# فَرْضِيَّةُ الصَّلَاةِ

# 2. నమాజ్ దైవము విధించిన ఆజ్ఞ

**మతసిద్ధాంతం 4 : మేరాజ్ రాత్రి నమాజులు విధిగా నిర్ణయించబడ్డాయి**

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ فُرِضَتْ عَلَى النَّبِيِّ ﷺ الصَّلَوَاتُ لَيْلَةَ أُسْرِيَ بِهِ خَمْسِينَ ثُمَّ نَقَصَتْ حَتّٰى جُعِلَتْ خَمْساً ثُمَّ نُودِيَ يَا مُحَمَّدُ ﷺ إِنَّهُ لَا يُبَدَّلُ الْقَوْلُ لَدَيَّ وَإِنَّ لَكَ بِهٰذِهِ الْخَمْسِ خَمْسِينَ. رَوَاهُ أَحْمَدُ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ وَصَحَّحَهُ.

హ్రజత్ అనస్‌బిన్‌మాలిక్ (ర.అ) గారు ఇలా ఉల్లేఖించారు. మేరాజ్ రాత్రి ముహ్రపవక్త హ్రజత్ ముహమ్మద్ (స.అ.సం.) గారిపై 50నమాజులు విధిగా నిర్ణయించబడ్డాయి. మరల తగ్గుతూ తగ్గుతూ 5ఉండిపోయినవి. చివరకు అల్లాః తరపున ఇలా ప్రకటించబడింది. "ఓ ముహమ్మద్ (స.అ.సం.) నాయొద్దమాటలు మార్చబడవు. కావున ఐదు నమాజులకు బదులుగా ఏబది నమాజుల పుణ్యాము ప్రసాదించబడును. (అహ్మద్ నసాయీ, తిర్మిజీ ఈ హదీసును ఉల్లేఖించారు. మరియు తిర్మిజీ దీనిని సహీహ్ అని వక్కాణించారు.)

**మతసిద్ధాంతం 5 : హ్రజత్ (ముహమ్మద్ (స.అ.సం.) గారు మక్కానుండి మదీనాకు వలస వెళ్లుటకు పూర్వము రెండు రెండు రకాతులు మరియు హిజ్రత్‌కు పిదప నాలుగు నాలుగు రకాతులు నమాజు దైవాజ్ఞతో విధిగా నిర్ణయించబడింది.**

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ فُرِضَتِ الصَّلٰوةُ رَكْعَتَيْنِ ثُمَّ هَاجَرَ النَّبِيُّ ﷺ فَفُرِضَتْ أَرْبَعاً وَتُرِكَتْ صَلَاةُ السَّفَرِ عَلَى الْأَوَّلِ رَوَاهُ أَحْمَدُ وَالْبُخَارِيُّ.

హ్రజత్ ఆయిషా (ర.అ) గారు ఇలా అన్నారు. "మేరాజ్‌రాత్రి రెండు రెండు రకాతులు విధిగా నిర్ణయించబడ్డాయి. హిజ్రత్ అనంతరము నాలుగు నాలుగు రకాతులు విధిగా నిర్ణయించబడ్డాయి. కాని ప్రయాణములోని నమాజు మొదటి ఆదేశమునననుసరించియే ఉండెను." (అహ్మద్ బుఖారీ)

https://teluguislam.net